వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్‌వో వెంకటరమణ
- పలు కాలనీల పరిశీలన

పోచమ్మమైదాన్, ఆగస్టు 21: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకటరమణ అన్నారు. దేశాయిపేట అర్బన్ హెల్త్ సెంటర్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం కాశీబుగ్గలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. దేశాయిపేటలోని మలేరియా పాజిటివ్ ఉన్న ప్రాంతాల్లో పర్యటించారు. వర్షాకాలంలో సంభవించే వ్యాధులపై ప్రజలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంతోపాటు సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా దేశాయిపేట అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో నమోదైన మలేరియా వ్యాధిగ్రస్తుల ఇళ్లల్లోకి వెళ్లి వివరాలను నమోదు చేసుకున్నారు. అలాగే, వైద్య శిబిరాన్ని సందర్శించి, వ్యాధుల నమోదును క్షుణ్ణంగా తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి జ్వర పీడితులను గుర్తించి, రక్త పరీక్షలు చేసి తక్షణమే వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజలు శుభ్రత పాటించి దోమలు, నీటి ద్వారా వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందాలని కోరారు. బల్దియా సిబ్బంది సహకారంతో నీటి గుంతల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయాలన్నారు. ఆయన వెంట వైద్యాధికారులు కిరణ్, భరత్‌కుమార్, ఇన్‌చార్జి ఏఎంవో మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్లు అజయ్, విజయేంద్ర కుమార్, సూపర్‌వైజర్లు సదానందం, మధుకర్, సీవో జన్ను కోర్నెలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మరొకరికి తీవ్రగాయాలు

రాహుల్‌రెడ్డి (ఫైల్)

వర్ధన్నపేట, ఆగస్టు 21: మండలకేంద్రంలోని బ్లాక్ తహసీల్దార్ కార్యాలయం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. వర్ధన్నపేటకు చెందిన స్నేహితులు రాహుల్‌రెడ్డి(22), ఎండీ.గౌస్‌పాషా(20) మంగళవారం రాత్రి బైక్‌పై వర్ధన్నపేట నుంచి బ్లాక్ ఆఫీస్ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో వేగంగా వస్తున్న లారీ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో రాహుల్‌రెడ్డి, గౌస్‌పాషా తీవ్రంగా గాయపడగా అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ రాహుల్‌రెడ్డి మృతి చెందాడు. వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S.NO. 3817 OF 2022
(Old O.S.NO. 482 OF 2018)
Between:-
Madishetty Chakrapani ...Plaintiff
And
Billa Dharma Reddy & others ...Defendants

NOTICE

To
1. Tikka Vijay Kumar S/o Veera Somaiah, Aged: 47 Years, (D-3) Occu: Agriculture, R/o H.No.2-2-40, Naimnagar, Hanamkonda, Warangal City & Dist.,
2. Balagoni Rajesh Khanna S/o Rajamogil, Aged: 35 Years, (D-4) Occu: Business, R/o H. No.4-3, Vangapahad Village, Hasanparthy Mandal, Warangal Dist.,
Please take notice that the above suit filed by the plaintiff Madishetty Chekrapani against you for the relief of injunction decree in O.S.NO. 3817 of 2022 (Old O.S.No. 482 of 2018) on the file of the Principal Junior Civil Judge at Hanumakonda is posted on 23-8-2024 for your appearance. Therefore, you are hereby required to appear on 23-8-2024 at 10.30 a.m., either in person or through an Advocate before the Hon'ble Court, failing which, exparte orders will be passed against you.
//BY ORDER OF THE COURT//
Sd/- P. LAXMINARAYANA, Advocate
H.No.1-7-1343, Road No.6,
Advocates Colony, Balasamudram, Hanumakonda
Cell No: 9390105145

4 సెల్‌ఫోన్ల చోరీ

కరీమాబాద్, ఆగస్టు 21: అలిసిసొలిసి నిద్రిస్తున్న కార్మికుల నుంచి ఓ దొంగ నాలుగు సెల్‌ఫోన్లను దొంగిలించాడు. వివరాల్లోకి వెళ్తే.. కరీమాబాద్‌లోని ఓ కాలనీలో నూతనంగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. కొన్ని రోజులుగా అక్కడే ఉంటూ కార్మికులు పని చేస్తున్నారు. రోజూ మాదిరిగానే మంగళవారం రాత్రి నలుగురు కార్మికులు భోజనం చేసి నిద్రించారు. ఉదయం లేచి చూడగా కార్మికులకు చెందిన 4 సెల్‌ఫోన్లు చోరీకి గురయ్యాయి. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

CHANGE OF NAME
I, Syed Rafeeq Ahmed s/o Syed Habeeb Ahmed(New NAME) now lately called Syed Rafeeque Ahemed S/o Syed Habeeb Ahmed(Old Name)and resident of H.NO.11-23-2230, L B Nagar, Warangal, TS do herebysolemnly declare.

బోర్‌వెల్స్
★అశోక్ బోర్‌వెల్స్-6 1/2, 4 1/2 బోర్లు బావిలో సైడు, నీలువు బోర్లు వేయబడును. పాతబోర్లు ప్రెసింగ్, రీబోర్ చేయబడును. హన్మకొండ, మడికొండ. సంప్ర|| కె.అశోక్ సెల్: 9010735264
NTW-00000

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTek SEPTIC TANK CLEANING AND REPAIRING
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLOT FOR SALE
★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

- వెనుకబడిన పిల్లలపై దృష్టి సారించాలి
- సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి
- కలెక్టర్ సత్య శారద
- మోడల్ స్కూల్, హెల్త్ సెంటర్ తనిఖీ

కాశీబుగ్గ : అర్బన్ హెల్త్‌సెంటర్‌లో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్య శారద

గీసుగొండ, ఆగస్టు 21: విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధించాలని, బట్టి చదవులు కాకుండా సబ్జెక్టులపై పట్టు సాధిస్తేనే రాణిస్తారని కలెక్టర్ సత్య శారద అన్నారు. మండలంలోని వంచనగిరి మోడల్ స్కూల్, కళాశాలను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణతోపాటు హాస్టల్ పరిసరాలు, తరగతి గదులను పరిశీలించి శుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడారు. ఆర్థిక, భౌతికశాస్త్రం, గణితంపై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని టీచర్లకు సూచించారు. సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, ఎస్‌వో హిమబిందు, డీటీ రవీందర్ పాల్గొన్నారు.

దవాఖానల్లో సదుపాయాలు ఉండాలి

కాశీబుగ్గ: కాశీబుగ్గ ప్రాంతంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు, ల్యాబ్ టెస్టుల వివరాల రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ నెలలో డెంగ్యూ సోకిన వ్యక్తికి చికిత్స అందించామని, నిత్యం 40 నుంచి 50 మందికి వైద్యం చేస్తున్నామని సెంటర్ వైద్యుడు తెలిపారు. ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా వైద్య సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు. సమయపాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. దవాఖానలో అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సూచించారు. వైద్య పరికరాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి ఆరోగ్య సమస్య తలెత్తినా వెంటనే దవాఖానలో చికిత్స పొందాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, తహసీల్దార్ ఇక్బాల్, సూపర్‌వైజర్ మోహన్, సంతోష్, గీత, సిబ్బంది ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

ఖిలావరంగల్: ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు సమష్టిగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై నియమించిన బృందాలకు ఆమె దిశానిర్దేశం చేశారు. 2020 ఆగస్టు 26లోపు రిజిస్ట్రేషన్ అయి దరఖాస్తు చేసుకున్న వారిని మాత్రమే పరిగణలోకి తీసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏపీవో రామా రవీందర్, టీపీవో రత్నకుమారి, ఎల్ఆర్ఎస్ సెక్షన్స్ సూపరింటెండెంట్ రంజిత్ పాల్గొన్నారు.

ఎంజీఎం అసిస్టెంట్ డైరెక్టర్ బాధ్యతల స్వీకరణ

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 21: ఎంజీఎం హాస్పిటల్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎండీ ఇస్మాయిల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల ప్రభుత్వ దవాఖాన ఏడీగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఆయన సీనియర్ అసిస్టెంట్‌గా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు ఎంజీఎం హాస్పిటల్, రీజినల్ డైరెక్టర్ కార్యాలయంలో సైతం తన సేవలు అందించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కరీమాబాద్, ఆగస్టు 21: మామునూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాడుతున్న ఏడుగురిని బుధవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 23,210 నగదు, 7 సెల్‌ఫోన్లు, కార్డులను సీజ్ చేశారు. తదుపరి విచారణ కోసం మామునూరు పోలీసులకు అప్పగించారు.

'రేపటి బ్లాక్ డేను విజయవంతం చేయాలి'

పోచమ్మమైదాన్, ఆగస్టు 21: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేయాలని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు కె.రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ఉపాధ్యాయులు ఈ నెల 23న నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. జీవో నంబర్ 28 ప్రతులను ప్రతి జిల్లా, మండలకేంద్రాల్లో దహనం చేయాలని కోరారు.

మద్దతుదారుల చేతి ముద్రలు సేకరిస్తున్న వైద్య విద్యార్థులు

కేఎంసీ ఎదుట వైద్య విద్యార్థుల నిరసన

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 21: కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై లైంగిక దాడి, హత్య ఘటనపై జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ కాకతీయ మెడికల్ కళాశాల విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. కాకతీయ మెడికల్ కళాశాల ఎదుట ఏర్పాటు కళాశాల విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు, వైద్యులు భారీగా తరలివచ్చారు. వైద్య విద్యార్థులపై జరుగుతున్న దాడులు, అమానవీయ ఘటనలను వ్యతిరేకిస్తూ రోడ్డుపై ముగ్గులు వేసి తమ నిరసన తెలిపారు. కళాశాల ప్రధాన ద్వారం ఎదుట జస్టిస్ ఫర్ అభయ ఆకృతిలో కొవ్వొత్తులు వెలిగించి మృతురాలికి నివాళులర్పించారు. అనంతరం ఘటన జరిగిన సమయంలో బాధితురాలి అనుభవించిన బాధను వివరిస్తూ ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. కేంద్రం, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. మట్టెవాడ పోలీసులు భద్రతా చర్యలను పర్యవేక్షించారు.

బీఆర్ఎస్ మండల కన్వీనర్‌గా రాజేశ్వర్‌రావు

పర్వతగిరి, ఆగస్టు 21: బీఆర్ఎస్ మండల కన్వీనర్‌గా కల్లెడకు చెందిన ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావును నియమించారు. మండల కేంద్రంలోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గృహంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో దయాకర్‌రావు సూచన మేరకు మాజీ వైస్ ఎంపీపీగా పని చేసిన రాజేశ్వర్‌రావును నియమించారు. రాజేశ్వర్‌రావును పార్టీ నేతలు సన్మానించారు.

మండలస్థాయి క్రీడా శాఖల ఏర్పాటు

కాశీబుగ్గ, ఆగస్టు 21: క్రీడా విభాగానికి సంబంధించిన జిల్లాలోని 13 మండలాల్లో మండలస్థాయి క్రీడా శాఖలను ఏర్పాటు చేస్తామని డీఎస్‌డీవో సత్యవాణి తెలిపారు. ఈ నెల 28లోగా కమిటీ సభ్యుల వివరాలను ఓసిటీలోని జిల్లా యువజన, క్రీడా కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.

గుప్తనిధుల కోసం ఇంట్లో తవ్వకాలు

చెన్నారావుపేట, ఆగస్టు 21: గుప్తనిధుల కోసం ఇంట్లో తవ్వకాలు జరిపిన ఘటన పాపయ్యపేటలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చీనూరి యాకయ్య తన ఇంట్లో గుప్తనిధులు ఉన్నాయని ఓ భూత వైద్యుడు చెప్పడంతో మంగళవారం అర్ధరాత్రి తవ్వకాలు చేపట్టాడు. దీన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై అరుణ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి పాపయ్యపేటకు చేరుకొని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. యాకయ్య సహా పలువురిని అదుపులోకి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

చెన్నారావుపేట, ఆగస్టు 21: మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ పబ్బతి ప్రతాప్‌రెడ్డి ఇటీవల అనారోగంతో మృతి చెందాడు. ఆటో యూనియన్ సభ్యులు బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి, సిద్ధ ఉపేందర్, యూనియన్ అధ్యక్షుడు బండారి సత్యం, ముఖ్య సలహాదారుడు నాంపెల్లి సంపత్, ఎం భిక్షపతి, ఉపాధ్యక్షుడు రాజు, మోహన్ పాల్గొన్నారు.

ఉర్సులో కవ్వాలి

కవ్వాలిలో పాల్గొన్న నరేందర్

కరీమాబాద్, ఆగస్టు 21: ఉర్సులోని హవేలీలో పీఠాధిపతి ఎహియాపాషా ఖాద్రీ ఆధ్వర్యంలో బుధవారం కవ్వాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు భజనలు, ప్రార్థనలు చేశారు. ఉర్సులో ఏటా కవ్వాలి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బీఆర్ఎస్ నాయకుడు మసూద్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఆపరేషన్ చేయకుండానే ఇన్సూరెన్స్ క్లెయిమ్! బాధితుల ఆందోళన

కాశీబుగ్గ, ఆగస్టు 21: ఆపరేషన్ చేయకుండానే హెల్త్ ఇన్సూరెన్స్ నుంచి డబ్బులు క్లెయిమ్ చేసిన ఘటన వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జరిగింది. బాధితుడు బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి దవాఖాన ఎదుట ఆందోళనకు దిగాడు. అతడి కథనం ప్రకారం.. కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన అల్లి రాజేశ్(30) సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ వరంగల్‌లోని సంరక్ష హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్నాడు. తన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డుపై శనివారం చికిత్స ప్రారంభించి కిడ్నీలో స్టోన్స్ ఉన్నట్లు తెలిపారు. అన్ని పరీక్షలు చేసి మూడు వారాల తర్వాత ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. బుధవారం డిశ్చార్జి చేసినప్పుడు పేషెంట్ ఆల్కాహాలిక్ అని ఆసుపత్రి బిల్లు రూ. లక్షా 80 వేల బిల్లు అయిందని, అందులో సగం కట్టాలని సూచించారు. తాను ఆల్కాహాలిక్ అని తెలపలేదని నిలదీయడంతో వెంటనే వారు మాట మార్చి, మీ బిల్లు రూ. 77,500 అయిందని రూ. 2800 చెల్లిస్తే సరిపోతుందని చెప్పగా ఆ బిల్లు చెల్లించాడు. దీంతో హెల్త్‌కార్డు నుంచి రూ. 77 వేలు క్లెయిమ్ అయినట్లు మెసేజ్ వచ్చింది. వెంటనే అతడు హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోగా, చిన్న ఆపరేషన్ చేయాలని వైద్యులు సలహా ఇచ్చారు. తన హెల్త్‌కార్డు వారికి ఇవ్వగా.. ఆపరేషన్ చేసినట్లు బిల్లు క్లెయిమ్ అయినట్లు వైద్యులు తెలిపారు. రాజేశ్ తన బంధువులతో కలిసి సంరక్ష ఆసుపత్రికి వచ్చి ఆపరేషన్ చేయకుండా బిల్లు ఎలా క్లెయిమ్ చేస్తారని వైద్యులను నిలదీశాడు. వైద్యుల ఖర్చు రూ. 64 వేలు అయిందని బిల్లు చూపారు. రూ. 77 వేలు ఎలా క్లెయిమ్ చేస్తారని బాధితుడు మండిపడ్డాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి వెనుదిరిగారు.

ఒకేషనల్ విద్యతో ఉపాధి

నెక్కొండ, ఆగస్టు 21: ఒకేషనల్ విద్యకు మంచి డిమాండ్ ఉందని, విద్యార్థులకు తక్కువ కాలంలో, తక్కువ ఖర్చుతో త్వరగా ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉందని జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీధర్ సుమన్ అన్నారు. నెక్కొండలోని శ్రీవికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఒకేషనల్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ ఎంఎల్‌టీ, ఎంపీహెచ్ డబ్ల్యూ రెండేళ్లు పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు అప్రెంటిస్‌షిప్ చేసుకొని వివిధ ఆసుపత్రుల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చని, లేదంటే బీఎస్సీ ఎంఎల్‌టీ, బీఎస్సీ నర్సింగ్, పారామెడికల్ కోర్సులు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఒకేషనల్ కళాశాలలో ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమై అధ్యాపకులతో మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీవికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనందరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నెక్కొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో తనిఖీ చేశారు.

ఇంట్లో చోరీ

ఖానాపురం, ఆగస్టు 21: ఇంట్లో చోరీ జరిగిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై రఘుపతి కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి లత తన భర్త క్రాంతికుమార్‌తో కలిసి బుధవారం కూలి పనులకు వెళ్లగా, కూతురు పాఠశాలకు వెళ్లింది. బాలికకు జ్వరం రావడంతో ఉపాధ్యాయుడు తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఇంటికి తీసుకెళ్లమని చెప్పాడు. దీంతో లత స్కూల్‌కు వెళ్లి తన కూతురును తీసుకొని ఇంటికి వచ్చింది. ఈ క్రమంలో తాళం పగులగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలోని బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి, రూ. 10 వేల నగదును అపహరించుకుపోయారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆయిల్‌పాం సాగుకు జిల్లాలో అనువైన నేలలు

సమావేశంలోమాట్లాడుతున్న సంగీత

సంగెం, ఆగస్టు 21: ఆయిల్‌పాం పంటకు జిల్లాలోని నేలలు అనువుగా ఉన్నాయని, రైతులు పంట సాగు చేయాలని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీ సంగీత కోరారు. గవిచర్ల రైతు వేదికలో బుధవారం ఉద్యాన శాఖ, రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో బిందు సేద్యం నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఆయిల్‌పాం పంటలో ఇతరాలను అంతర పంటగా వేసుకోవడం వల్ల నాలుగేళ్ల వరకు అదనపు ఆదాయం పొందొచ్చన్నారు. పంటకు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎలాంటి నష్టం జరగదన్నారు. పట్టా భూమి, నీటి వసతి కలిగిన రైతులందరూ ఆయిల్‌పాం పంట సాగు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీశ్‌నారాయణ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు కంపెనీ పరిధిలో 5,700 ఎకరాల్లో పంట సాగు చేశారని, ఈ ఏడాది రెండు వేల ఎకరాలకు మొబైల్ యాప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో నెటాఫిమ్ ఆగ్రోనమిస్ట్ సుబ్బారావు, వరంగల్ ఉద్యాన అధికారి తిరుపతి, రాకేశ్, డ్రిప్ ఇరిగేషన్ డీసీవోలు, ఎఫ్‌సీవోలు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు సాగునీటి కష్టాలు

- పాకాలలో ఎండిపోతున్న పంట పొలాలు
- సరస్సు నిండినా నీరందని పరిస్థితి
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఆందోళనలో అన్నదాతలు


ధర్మారావుపేట శివారు సంగెం కాల్వ నీరందక ఎండిపోతున్న పొలం

ఖానాపురం, ఆగస్టు 21: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాకాల సరస్సు నిండి మత్తడి దుంకుతున్నది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుంది పాకాల ఆయకట్టు రైతుల పరిస్థితి. పాకాల సరస్సు నిండా నీళ్లు ఉన్నప్పటికీ పంట కాల్వల నిండా గుర్రపు డెక్క ఆకు, సిల్ట్ పేరుకుపోవడంతో చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి దాపురించింది. ఇన్ని రోజులు వర్షపు నీళ్లపై ఆధారపడి నాట్లు వేసుకున్న రైతులు పది రోజులుగా వర్షాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాల లేమితో ప్రధానంగా ధర్మారావుపేట శివారులోని సంగెం–4 చివరి ఆయకట్టులో, కొత్తూరు దుంపిళ్లపాయ శివారులో వంద ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

గతంలో ఇలాంటి పరిస్థితి లేదు..

చెరువు నిండా నీళ్లుండి నాటేసిన 15 రోజుల్లో పంటలు ఎండిపోయిన దాఖలాలు ఇప్పటివరకు జరుగలేదని రైతులు వాపోతున్నారు. ముందస్తుగానే పంట కాల్వల్లో పిచ్చి మొక్కలు, షిల్ట్ తొలగించాల్సిన అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో ఆదిలోనే వరి పంట ఎండిపోతున్నది. పాకాల సరస్సు నిండా నీళ్లున్నా వరుణదేవుడికేసి ఎదురుచూడాల్సి వస్తోందనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాకాల పంట కాల్వల మరమ్మతులపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాకాల చివరి ఆయకట్టు పంటలు ఎండిపోకుండా నీరందించాలని ఇరిగేషన్ అధికారులను రైతులు కోరుతున్నారు. ఈ విషయమై పాకాల ఇరిగేషన్ డీఈ రమేశ్‌ను వివరణ కోరగా స్పందించలేదు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణ గౌడ్

మాట్లాడుతున్న వెంకటనారాయణగౌడ్

నర్సంపేట రూరల్/నర్సంపేట, ఆగస్టు 21: ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సూచనల మేరకు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాలతో డివిజన్‌వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మండల శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలి

నర్సంపేట రూరల్, ఆగస్టు 21: విద్యార్థులు దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలని బిట్స్ చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి సూచించారు. లక్నేపల్లిలోని బిట్స్ కళాశాలలో బీటెక్ ల్యాటరల్ ఎంట్రీ ప్రవేశ విద్యార్థులకు బుధవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాళ్లు డాక్టర్ వీఎస్ హరిహరన్, డీన్ విక్రంరెడ్డి, బిట్స్ సెక్రటరీ డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, ఏవో సలేంద్ర సురేశ్, డాక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

ఖానాపురం, ఆగస్టు 21: ఇటీవల బదిలీపై వెళ్లిన బాలుతండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సంపూర్ణను బుధవారం గ్రామస్తులు సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిళ్లు, పెన్నులను బహూకరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'నిందితులను కఠినంగా శిక్షించాలి'

కరీమాబాద్, ఆగస్టు 21: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో పీజీ వైద్య విద్యార్థినిపై లైంగిక దాడి చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు గున్నాల ప్రభాకర్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం కరీమాబాద్‌లో నిరసన తెలిపారు. దేశంలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని కోరారు.

'నేటికి మహిళలకు రక్షణ లేకపోవడం సిగ్గుచేటు'

నర్సంపేట : స్వతంత్ర భారత దేశంలో నేటికి మహిళలకు ప్రభుత్వాలు రక్షణ కల్పించకపోవడం సిగ్గుచేటని ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం అన్నారు. పట్టణంలో ఏఐఎఫ్‌టీయూ, హమాలీ అనుబంధ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. కోల్‌కతాలోని ఆర్జీకర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పీజీ వైద్య విద్యార్థినిపై కిరాతకంగా లైంగిక దాడి చేసి హత్య చేయడం దారుణమన్నారు. బాధ్యులను వెంటనే ఉరి తీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు చింతం యాకన్న, రొట్టె శ్రీనివాస్, పోశాలు, రవి, బాబు, ఏసుపతి, ఐలన్న, రమేశ్, భద్రు తదితరులు పాల్గొన్నారు.

గురువుల సేవలు మరువలేనివి

కార్పొరేటర్ పల్లం పద్మ

కరీమాబాద్, ఆగస్టు 21: పిల్లలకు విద్యాబుద్ధులు పాటు సమాజంపై అవగాహన పెంపొందించే గురువుల సేవలు మరువలేనివని కార్పొరేటర్ పల్లం పద్మ అన్నారు. ఎస్ఆర్ఆర్ తోటలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం టీచర్ జయప్రకాశ్ వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దేది గురువులే అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

నల్లబెల్లి, ఆగస్టు 21: అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో బుధవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన మార్త నాగరాజు(50) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కాలు కోల్పోయాడు. దాతల సహకారంతో కృత్రిమ కాలు ఏర్పాటు చేసుకుని తన భార్యతో కలిసి ఆటోలో అల్లం, వెల్లుల్లి వ్యాపారం చేస్తున్నాడు. రాఖీ పౌర్ణమికి వచ్చిన తన బిడ్డలతో నాగరాజు ఆనందంగా గడిపాడు. అనంతరం తన పిల్లలు, భార్య ఓ ఫంక్షన్‌కు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నాగరాజు మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

ఉరేసుకొని యువకుడు..

కరీమాబాద్: ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. లెనిన్‌నగర్‌కు చెందిన సింగారపు శివ(24) తల్లిదండ్రులు కొంతకాలం క్రితం మరణించారు. దీంతో బంధువుల ఇంట్లో ఉంటున్నాడు. నాటి నుంచి డిప్రెషన్‌లో ఉంటూ పలుమార్లు ఆత్మహత్యాయత్నం చేశాడు. బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

ఆర్యవైశ్యుల సంక్షేమమే క్లబ్ లక్ష్యం

స్టేట్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశం

గిర్మాజీపేట, ఆగస్టు 21: వ్యాపార వృత్తికి ఆర్యవైశ్యులు దూరమవుతున్నారని స్టేట్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ పెద్ది వెంకటేశం అన్నారు. పిన్నవారివీధిలోని సంఘం కార్యాలయ భవనంలో ఇన్‌చార్జి అధ్యక్షుడు తోట మార్కండేయ అధ్యక్షతన బుధవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సమాజ అభివృద్ధిలో తమవంతు సహాయం అందించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. అనంతరం సంఘం సభ్యుల సమక్షంలో 15 మంది పెన్షన్‌దారులకు రూ. 300 చొప్పున అందించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వల్లాల పృథ్వీరాజ్, గుమ్మడవెల్లి సత్యనారాయణ, పుల్లూరు కిశోర్, వాసుదేవులు, సుధాకర్, ఈశ్వర్ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామిని దర్శించుకున్న సీఎం ఓఎస్‌డీ

గీసుగొండ, ఆగస్టు 21: మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయాన్ని బుధవారం సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మనవడి పుట్టు వెంట్రుకలను స్వామివారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేణుగోపాలస్వామిని తమ కుటుంబం ఇలవేల్పుగా కొలుస్తామని శ్రీనివాస్ తెలిపారు. ఎండోమెంట్ ద్వారా ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం వారిని అర్చకులు ఆలయ మర్యాదలతో సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, చైర్మన్ సాంబరెడ్డి, నాయకులు కొమురారెడ్డి, రుద్రప్రసాద్ పాల్గొన్నారు.

డీఈవోకు శుభాకాంక్షల వెల్లువ

గిర్మాజీపేట, ఆగస్టు 21: నూతన డీఈవోగా బాధ్యతలు చేపట్టిన జ్ఞానేశ్వర్‌ను బుధవారం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

మరిన్ని వార్తలు 9వ పేజీలో